యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టండి

డిఐఇపిసి సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: పరిశ్రమలకు సకాలంలో అనుమతులు జారీ చేయడంతోపాటు, యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ది డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ & ఎక్స్‌పోర్ట్ ప్రామోషన్ కమిటీ) సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో శుక్రవారం జరిగింది. జిల్లాలో కొత్త పరిశ్రమలు, పారిశ్రామిక వాడల స్థాపన విస్తరణకు ఉన్న అవకాశాలను, భూముల కేటాయింపు, ఇతర అంశాలపై ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పిఎంఇజిపి పథకం క్రింద ఇప్పటివరకు అనుమతులు మంజూరు చేసిన యూనిట్లను వెంటనే ప్రారంభింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పరిశ్రమలు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడల స్థాపనకు పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. కొత్తవలస మండలం బలిఘట్టం, రెల్లి, పెదరావుపల్లి, కంటకాపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత భూములను కేటాయించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే భూముల మ్యుటేషన్‌పైనా, వివిధ పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుపై చర్చించారు. కంటకాపల్లి క్లస్టర్, భోగాపురం మండలం దిబ్బపాలెంలో పాడైపోయిన పైప్‌లైన్ అంశం, పిఎంఇజిపి, ఆసుపత్రులు, ఆరోగ్య పరీక్షా కేంద్రాల సెంటర్‌కు స్థలం కేటాయింపు, బీమాలిలో మామిడి తాండ్ర తయారీ క్లస్టర్, షాపింగ్ మాల్స్‌లో అగ్నిప్రమాదాల నివారణా చర్యలు, డిపిఐఐటి సర్వే, అర్ధన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్క్, టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు, వివిధ పరిశ్రమలకు భూముల కేటాయింపు అంశం, భూముల స్థితిలో మార్పులు తదితర అంశాలపై చర్చించారు. భూ సంబంధిత అంశాలపై దృష్టి పెట్టి తగిన చర్యలను తీసుకోవాలని ఆర్‌డిఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో విజయనగరం ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ ఆర్.పాపారావు, డిడి నాగేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల చేతివాటంతో అనర్హులకు ఇళ్లస్థల పట్టాలు?

తప్పుడు నివేదిక సమర్పించిన వీఆర్వో!

తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన బొద్దాం ఎస్సీలు

విశాలాంధ్ర-వేపాడ: వడ్డించేవాడు మనవాడైతే ఏ చివర కూర్చున్నా పరవాలేదు అన్న చందంగా తయారయింది మండలంలోని బొద్దాం గ్రామంలో ఇళ్ల స్థల పట్టాదారుల జాబితా.వివరాల్లోకి వెలితే గత ప్రభుత్వ హయాంలో 2019ఎన్నికల ముందు 26ముస్లిం కుటుంబాలకు అప్పటి ఎమ్మెల్యే కోళ్ల పట్టాలు పంపిణీ చేసారు. కానీ ఇళ్ల స్థలాలు అప్పగించలేదు. ఎన్నికల్లో టీడీపీ ఓటమిపాలు కాగా వైసీపీ అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి మొన్నటి వరకూ వారి దగ్గర పట్టాలు మాత్రమే మిగిలాయి. కాలక్రమంలో పట్టాలు ఇచ్చిన 26మందిలో కొంతమంది ఇల్లులు నిర్మించుకున్నారన్న విషయం బయటకు పొక్కింది. ఇదిలా ఉండగా స్థానిక వైసీపీ నేతల ఒత్తిడి మేరకు తహసీల్దార్ ప్రసన్నకుమార్ స్పందించి అర్హులను గుర్తించేందుకు విచారణ జరపాల్సిందిగా వీఆర్వోకి బాధ్యతలు అప్పగించారు. వీఆర్వో స్థానిక వైసీపీ నేతలు ఒత్తిడి మేరకు చేతి వాటం చూపి 22 మందిని అర్హులుగా పేర్కొంటూ నివేదిక సమర్పించారు. నిజానికి 22మంది అర్హులని తయారు చేసిన జాబితాలో 10మంది మాత్రమే అర్హులని మిగిలిన వారంతా అనర్హులని పేర్కొంటూ తహసీల్దార్ ప్రసన్నకుమార్ కు బొద్దాం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనివాసుడు కొత్తపల్లి రాజు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసాడు. అలాగే ఎస్సీ కాలనీలో కూడా ఇళ్ల స్థల పట్టాల మంజూరు కోరుతూ దరఖాస్తులు ఆన్లైన్ చేసి ఉన్నందున ఇటు అర్హులైన ముస్లింలకు అటు అర్హులైన ఎస్సీలకు ఒకేసారి పట్టాలు మంజూరు చేసి స్థలాలు అప్పగించాలని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కున్నారు. అలాగే రెవిన్యూ అధికారుల చేతి వాటంపై ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి న్యాయం కోరుతామని స్థానిక విలేకరులకు తెలిపారు. ..

సూర్యలక్ష్మికి రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణానికి చెందిన ప్రముఖ కళా సామాజిక నాటక రంగంలో విశేష సేవలు అందిస్తున్న సూర్యలక్ష్మికి కళామిత్ర మండలి తెలుగు లోగిలి సంస్థ 17వ వార్షికోత్సవ సందర్భంగా కళామిత్ర రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కరం పొందారు ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన చెందిన కళా, సామాజిక సేవ, నాటకరంగంలో అనునిత్యం సేవలందిస్తున్న భోగరాజు సూర్య లక్ష్మి కి అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు అనంతరం సూర్యలక్ష్మి మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో మరింత సేవా కార్యక్రమాలు చేసే బాధ్యత తనపై పెరిగిందన్నారు. ఈ పురస్కారాన్ని కృష్ణ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి వి పూర్ణ చంద్, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ రావు, కమిటీ చైర్మన్ తెళ్ళ అరుణ, ప్రధానకార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, సినీ గేయ రచయిత భువన చంద్ర, తదితరులు చేతుల మీదుగా అందుకున్నారు.

స్టూడెంట్స్ బస్ పాస్ కౌంటర్ రాజాం లో ఏర్పాటు చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాజాం నియోజకవర్గ కన్వీనర్ దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు రాజాం లోనే బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజాం నియోజకవర్గ కన్వీనర్ బి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి ఉన్నత విద్యను అభ్యసించడానికి రాజాం పట్టణ కేంద్రంగా వేలాది మంది విద్యార్థులు వస్తున్నారని వీరికి అందుబాటులో బస్సు పాస్ కౌంటర్ లేదని దీనికోసం పాలకొండ శ్రీకాకుళం వెళ్లాల్సి రావడం వల్ల విద్యార్థులు తరగతులకు దూరమైచాలామంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే బస్సు పాస్ కౌంటర్ రాజాం పట్టణంలోని ఏర్పాటు చేయాలని కోరారు లేనిచో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు మధు పాల్గొన్నారు.

ఒక్కటైనా దక్కేనా? ఆ ఒక్కటీ అడక్కంటారా?

జిల్లా లో జనసేన పోటీపై చర్చోపచర్చలు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లా లో జనసేన అభ్యర్థి కి పోటీ చేసే అవకాశం దక్కేనా? ఒకవేళ బరిలో దిగే అవకాశం లభిస్తే ఎక్కడ నుంచి పోటీకి సై అంటారు? జనసేన అభ్యర్థి కోసం సీటు త్యాగం చేసే టిడిపి నేత ఎవరు? ఇవే ప్రస్తుతం జనసైనికుల మనసులో సందేహాలు. ఇటు జనసేనతో పాటు అటు టిడిపి లోనూ ఇటువంటి చర్చే సాగుతోంది.2019 ఎన్నికలలో ఉమ్మడి విజయనగరం జిల్లా లో ప్రధాన ప్రతిపక్షం టిడిపి తో పాటు జనసేన అభ్యర్థులూ ఎన్నికలలో పోటీచేసి ఓటమి పాలయ్యారు. అప్పుడు పోటీచేసిన నాయకులలో కొంతమంది జనసేన నాయకులు మాత్రమే ప్రస్తుతం యాక్టివ్ గా వున్నారు.వీరిలో విజయనగరం నియోజక వర్గానికి చెందిన పాలవలస యశస్వి ప్రస్తుతం జనసేన టీడీపీ సమన్వయ కమిటీ సభ్యురాలు గా,విజయనగరం నియోజక వర్గ ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్నారు.అలాగే నెల్లిమర్ల నియోజక వర్గం పోటీ చేసిన లోకం నాగ మాధవి కూడా నియోజక వర్గంలో నిత్యం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా తిరుగుతున్నారు.వీరితో పాటు మిగిలిన నియోజక వర్గాల్లో కూడా గత ఎన్నికలలో పార్టీ అభ్యర్థులుగా పోటీచేసిన వారిలో బొబ్బిలి నుంచి అప్పలనాయుడు వంటి వారు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు..అయితే చాలా నియోజక వర్గాల్లో కొత్త నాయకులు తెరపైకి వచ్చారు. ప్రస్తుతం టీడీపీ జనసేన పొత్తు కుదరడంతో రెండు పార్టీల కు చెందిన నేతలు కలిసి పనిచేస్తున్నారు.టీడీపీ జనసేన సమన్వయంతోనే అధికారం సాధ్యమని జనసేన నాయకులు వివిధ సందర్భాలలో జరిగిన సమావేశాల్లో చెపుతున్నారు కూడా. ఇంతవరకు బాగానే వున్నా జిల్లా లో జనసేనకు పోటీచేసే అవకాశం మాటేమిటనేది ఆ పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. పొత్తులో భాగంగా జిల్లా లో నెల్లిమర్ల నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశం జనసేనకు దక్కుతుందనే ఆశాభావం వారిలో వ్యక్తమవుతోంది.మరోవైపు నెల్లిమర్ల టిడిపి అభ్యర్థి గా కర్రోతు బంగార్రాజుకు టికెట్ ఖాయ మనే ధోరణిలో ఆయన అభిమానులున్నారు. అంతే ఇక్కడ జనసేన నుంచి టికెట్ ఆశిస్తున్న లోకం మాధవి నియోజక వర్గంలో ఉత్సాహం గా తిరుగుతూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా బలమైన అభ్యర్థి కావడం ఆమెకు కూడా కలిసి వచ్చే అంశంగా ఆ పార్టీ అభిమానులు అభిప్రాయ పడుతున్నారు.. అయితే. ఒకవేళ నెల్లిమర్ల లో అవకాశం దక్కకపోతే మరెక్కడ అనే చర్చకూడా జనసేన పార్టీలో నడుస్తోంది.గజపతినగరం నియోజక వర్గానికి చెందిన సీనియర్ నేత పడాల అరుణ జనసేన బాటపట్టడంతో ఆ నియోజక వర్గ స్థానాన్ని జనసేనకు కేటాయించే అవకాశాలపై కూడా జనసేన వర్గాల్లో చర్చ నడుస్తోంది.అయితే అక్కడి టిడిపి లో మాజీ ఎమ్మెల్యే కె ఎ నాయుడుతో పాటు కరణం శివరామకృష్ణ వంటి ఆశావహుల పేర్లు విన్పిస్తున్నాయి. శాసన సభ స్థానాల తో పాటు ఎంపి సీట్ పై కూడా జనసేన పార్టీలో చర్చ సాగుతోంది.విజయనగరం నియోజక వర్గం నుంచి శాసన సభకు అశోక్ గజపతిరాజు పోటీ చేస్తే, ఎంపిగా ఆ పార్టీ నుంచి ఎవరు బరిలోకి దింపే అవకాశం వుందనే విశ్లేషణలు చేస్తున్నారు. జిల్లా లో అన్ని శాసన సభా స్థానాలకు టిడిపి. తమ అభ్యర్థులనే బరిలో దింపి, ఎంపి సీట్ మాత్రం జనసేనకు ఇచ్చే అవకాశం వుందనే మాట కూడా విన్పిస్తోంది. టిడిపి అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి తాము కృషి చేస్తున్నందున, ప్రతిగా తమ ఎంపి అభ్యర్థి కి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు సహకరిస్తారనీ జనసేన కార్యకర్తల విశ్లేషణ..అయితే ఎంపిగా బరిలో దిగడం కంటే ఏదో ఒక ఎమ్మె ల్యే స్థానానికైనా పోటీ చేసే అవకాశం దక్కించుకుంటేనే మేలని జనసైనికుల్లో బలంగా విన్పిస్తోంది. ప్రస్తుతం రెండు పార్టీల నాయకులు,కార్యకర్తలు. కలిసి పనిచేయాల్సిన దశలో అటు టీడీపీ, ఇటు జనసేన పెద్దల నుంచి ఎవరికీ స్పష్టమైన హామీ లభించే పరిస్థితి లేదు. ఆశావహులంతా మరికొంతకాలం వేచి చూడక తప్పదు.

ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా మురళీమోహన్

విశాలాంధ్ర-విజయనగరం: ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా ఎం.మురళీ మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జెడ్ఎంగా పనిచేసిన యతిరాజు పదోన్నతి పొంది జిల్లానుంచి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జోనల్ మేనేజర్ గా నియమితులైన మురళీమోహన్, శుక్రవారం కలెక్టర్ నాగలక్ష్మిని కలిసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు.

బేస్మెంట్ స్థాయి ఇళ్లను రెండు నెలలలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన ప్రకారం మండలంలో వున్న బేస్మెంట్, కప్పు స్థాయిలలో వున్న ఇళ్లను గుర్తించి వాటిని రెండు నెలలలో పూర్తి చేయాలనే తెర్లాం మండలంలో 294 ఇళ్లను నిర్మించడానికి లక్ష్యం నిర్దేశించామని దానికి సచివాలయం వారీగా బేస్మెంట్, కప్పు స్థాయి నివేదిక సమర్పించాలని కోరామన్నారు. వాటితో పాటుగా వ్యక్తిగత మరుగుదొడ్లు, సోకుపిట్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిర్మాణాల సర్వే రిపోర్టులను పరిశీలించి గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా పూర్తి పర్యవేక్షణ బాధ్యతను గృహనిర్మాణ శాఖ ఏ.ఈ. తీసుకోవాలని సూచించారు.

నేడు జరగనున్న జాబ్ మేళా రద్దు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం బిజెపి కార్యాలయంలో శనివారం జరగనున్న జాబ్ మేళా అనివార్య కారణాల వలన రద్దు చేశామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు తెలిపారు మరల జాబ్ మేళా తేదీని తెలియజేస్తామని అన్నారు ఈ విషయం జాబ్ మేళాకు వచ్చినవారు గమనించాలని కోరారు. బిజెపి ఆధ్వర్యంలో అనేక ఫార్మసీ కంపెనీలు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

ఏఐటీయూసీ, సిటూ, ఐఎఫ్టీయూ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు శృంగవరపుకోట మండల కేంద్రంలోని ప్రకాష్ మార్కెట్ కేంద్రం వద్ద అంగన్వాడీ వర్కర్లు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేత మాణిక్యం, సీఐటీయూ నేతలు డి.శ్యామలా కుమారి, డి.జయలక్ష్మి, దంతేశ్వరి తదితరులు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అప్పటికీ పాలక ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఎనిమిదో తేదీ నుంచి పూర్తిగా కేంద్రాలు మూసివేసి సమ్మెలోకి వెళ్లాలని రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయని స్పష్టం చేశారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లించాలి, రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లు అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి, వేతనాలతలో సగం పెన్షన్ఇవ్వాలి, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలి, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి, మినీ వర్కులకు ప్రమో షన్లు ఇవ్వాలి, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి, రాజకీయ జోక్యం అరికట్టాలి, ఎఫర్స్ యాప్ రద్దు చేయాలి, అన్ని యాప్ లో కలిపి ఒకే యాప్ గా మార్చాలి, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, బీమా అమలు చేయాలి, పెండింగ్ లో ఉన్న సెంటర్ హద్దులు 2017 టీఏ బిల్లు ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కు పెంచాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి, లబ్ధిదారులకు న్యాయమైన ఆహారాన్ని సరఫరా చేయాలి, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి. శ్యామల కుమారి, డి.జయలక్ష్మి, కే.దంతేశ్వరి, ఏఐటీయూసీ నాయకులు వి.మాణిక్యం, డి.సుశీల, ఎస్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శారద కంపెనీ వద్ద ఉద్రిక్తత

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని

ప్రతిపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి గ్రామం వద్దగల శారద కంపెనీలో పనిచేస్తున్న ఎస్‌కోట మండలం తిమిడిగ్రామానికిచెందిన డి.మహేష్ బాబు(32) అకస్మాత్‌గా మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో పాటుగా ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేసాయి. కంపెనీ గేటువద్ద దర్నాకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి యాజమాన్యంతో చర్చలు జరిపారు. మృతుని కుటుంబానికి ఏడు లక్షలు, భార్య కు ఉద్యోగం ఇచ్చేందుకు అంగీకారం కుదరడంతో సమస్య సద్దుమణిగింది.

బొబ్బిలి పురపాలక సంఘం, విజయనగరం జిల్లా

నోటిఫికేషన్

బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఈ దిగువ తెలిపిన పోస్టులు భర్తీ చేయుటకు అర్హత గలవారి నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి.

వ.నెం.	పోస్టు పేరు	ఖాళీ వివరములు	అర్హతలు
1.	సీనియర్ స్టెనోగ్రాఫర్	1	గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత రంగంలో డిగ్రీ/టైప్ హయర్ మరియు లోయర్ కలిగి ఉండాలి.
2.	డ్రైవర్	1	10వ తరగతి పూర్తిచేసి ఉండాలి మరియు ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.
3.	పి.హెచ్. వర్కరు	1	9వ తరగతి పాస్/ఫెయిల్ చదువుట మరియు వ్రాయుట తెలిసి ఉండాలి.
4.	నాన్ పి.హెచ్. వర్కరు	1	9వ తరగతి పాస్/ఫెయిల్ చదువుట మరియు వ్రాయుట తెలిసి ఉండాలి.

పైన తెలిపిన పోస్టులకు తే. 08.12.2023ది లోగా అర్హతగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

సం.//- కమీషనర్

బొబ్బిలి పురపాలక సంఘం

పార్వతీపురం మన్యం

యస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక గాంధీ నగర్ కాలనీకి చెందిన వృద్దులు మరియు ఒంటరి మహిళలకి యస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంస్థ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ, శీతాకాలంలో దుప్పట్లు లేక వృద్దులు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించిన యస్ సొసైటీ దాతల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ జాయింట్ సెక్రటరీ వి. లక్ష్మి మరియు స్థానిక పెద్దలు కె. భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోబడవద్దు : ఐటిడిఎ పీవో

విశాలాంధ్ర-సీతంపేట: ప్రలోభాలకు లోబడవద్దని అర్హులైన వారందరూఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శుక్రవారం సీతంపేట గ్రామంలో ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు ఎలా వెయ్యాలి అనే దానిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈవీఎం యంత్రంలో ఓటు వేసిన అనంతరం మీరు వేసిన గుర్తుకే ఓటు నమోదు అయ్యిందా లేదా అన్నది కూడా చూసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. సీతంపేట గ్రామంలో ప్రతీరోజు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సీతంపేట మండలంలో గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన వాహనాన్ని పీవో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గీతాంజలి, తహసీల్దార్ నరసింహమూర్తి, డీటీ కుమారి, ఇతర రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జానుమల్లువలసలో

రెండు పశువుల శాలలు దగ్ధం : గాయపడిన ఎద్దు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జానుమల్లువలసలో గురువారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పశువుల శాలలు పూర్తిగా కాలిపోయాయి. దీంతో పాటు ఒక పశువుల శాలలో ఉండే ఎద్దు సగం కాలి పోయింది. వెంటనే బొబ్బిలి నుండి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.ఆర్ ఐ శ్రీనివాసరావు, విఆర్ఓ శ్రీనివాసరావులు శుక్రవారం వెళ్లి వివరాలు సేకరించారు. గ్రామానికి చెందిన యాల్ల తిరుపతిరావుకు చెందిన పశువుల శాల కాలిపోవడంతోపాటు ఆతని పశువు నగం కాలిపోయింది. మరో రైతు గుంట్రెడ్డి సింహాచలంకు చెందిన పశువుల శాల కూడా కాలిపోయింది. దీనిపై తహశీల్దార్ ఎన్వీ రమణకు నివేదిక అందజేసామని తెలిపారు.

పలు గ్రామాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని మరిపివలస,పెదభోగిలి, బూర్జ, ఇప్పలవలస తదితర గ్రామాల్లో నిత్యావసర సరుకుల పంపిణీనీ పార్వతీపురం ఆర్డీఓకె.హేమలత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్ణీత సమయంలోగా ఎం బి యు ఆపరేటర్లు సరుకులు ఇస్తున్నారా లేదా,తూకవ తనిఖీలు, ప్రభుత్వం ప్రకటించిన ధరలకు ఇస్తున్నారా లేదా తదితర అంశాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అన్ని షాపులు నిర్ణీత సమయంలోగా ప్రారంభం చేశారని, అంతా సంతృప్తి కరంగా ఉందని ఆమె తెలిపారు.ఆమెతోపాటు ఆర్ ఐ శ్రీనివాసరావు, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, డీలర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పాలకొండ ఆర్డీఓ, బిఎల్ఓలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. చనిపోయిన వారి పేర్ల జాబితాను ఓటర్ల లిస్టు నుండి తొలగింపు ప్రక్రియను, కొత్త ఓటర్ల నమోదును వేగవంతం చేయమన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించి, ఓటు ప్రాధాన్యత కల్పిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంకు ఎం ఆర్ వో రాములమ్మ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులు మానవ హక్కులుగా పరిగణించాలి

ప్రిన్సిపాల్ మంగ అధ్యక్షతన సదస్సు



విశాలాంధ్ర-మక్కువ: మహిళలపై జరుగు తున్న హింస దాడులు అరికట్టాలని మహిళా హక్కుల మానవ హక్కులుగా పరిగణించాలని రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా మక్కువ మండలం లో రాజా జూనియర్ కాలేజీలో ఈ రోజు సదస్సు జరిగింది. సదస్సుకు ప్రిన్సిపాల్, మంగ అధ్యక్షత వహిస్తూ సదస్సులో మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారని ప్రతి విషయాన్ని చాలెంజీగా తీసుకొని తనను తన నిరూపించు కోవాలని అన్నారు. శ్రామిక మహిళా సంఘం సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సదస్సులో ఇందిరా మాట్లాడుతూ సమాజంలో మహిళాభివృద్ధికి, మహిళా విద్యావశ్యకతకు బాటలు వేసిన వ్యక్తి గురజాడ అప్పారావు అని అన్నారు. ఆ కాలంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలైన వేధింపుల మీద చూసి చలించిపోయి తన కవిత రూపంలో కన్యాశుల్కం లాంటి కావ్యాన్ని రచించాడని అన్నారు. మహిళల అభివృద్ధి కేవలం విద్యతోనే సాధ్యమైతుందని ఆ దిశగా సమాజం మార్పు అవసరమని ఆనాడే సూచించిన వ్యక్తి అని అన్నారు. సమాజం మార్పుకు కృషి చేయాలి అన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలకు మీద అఘాయిత్యాలు విద్యార్థులలో మీద వేధింపులు ఎక్కువయ్యాయని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దీనికి నిదర్శనం మణిపూర్ హత్రాస్ లాంటి చోట మహిళలపై జరిగిన దాడులను అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళుతెరిచి మహిళల అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చిన్నతనం నుండి అభ్యుదయ భావాలతో మెలిగారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం గంగులు మాట్లాడారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. హెడ్ కానిస్టేబుల్,విద్యార్థి సంఘం నాయకులు టి ప్రభాకర్ కళాశాల అధ్యాపకులు వై రాంబాబు సాయి పాల్గొన్నారు.

10వ తరగతి ఫీజు గడువు పెంపు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పదవ తరగతి ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం పెంచిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చి, ఏప్రిల్ లో జరగబోయే పదవ తరగతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థుల పరీక్ష ఫీజు, వొకేషనల్, మైగ్రేషన్ సర్టిఫికెట్ కొరకు ఫీజును 5వ తేదిలోగా ఎటువంటి అపరాద రుసుము లేకుండా చెల్లించవచ్చని తెలిపారు. రూ.50 అపరాద రుసుము తో 10వ తేదీ, రూ.200 అపరాద రుసుముతో 12వ తేది, రూ.500 అపరాద రుసుముతో 14వ తేదిలోగా ఫీజు చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. మూడు సబ్జెక్ట్ ల కన్నా ఎక్కువ సబ్జెక్ట్ లు వ్రాయు విద్యార్థులు రూ.125 చెల్లించాలన్నారు. మూడు సబ్జెక్టు వరకు రూ.110, మైగ్రేషన్ సర్టిఫికెట్ కు రూ.80, వొకేషనల్ విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలని ఆయన తెలిపారు. ఏజ్ కాండోనేషన్ కొరకు రూ.300 చెల్లించాలని వివరించారు. పట్టణాలలో ఉండే ఎస్సి, ఎస్టి, బిసి రెగ్యులర్ విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.24 వేలు, రూరల్ లో అయితే రూ.20 వేలు మించని వారికి పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుందని అన్నారు. చెల్లించాల్సిన ఫీజులను www.bse.ap.gov.in వెబ్సైటు లో స్కూల్ లాగిన్ లో మాత్రమే చెల్లించాలని తెలిపారు. సిఎఫ్ఎంఎస్ లో బ్యాంకు చలానాలు అనుమతించడం జరగదని, ఏజ్ కాండోనేషన్ ఫీజును సిఎఫ్ఎంఎస్ చలనా ద్వారా చెల్లించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల సూచనలు యూజర్ మాన్యువల్ కు www.bse.ap.gov.in వెబ్సైట్ ను సందర్శించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు ఆహార కమిషన్ సభ్యులు రాక

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు శనివారం జిల్లా పర్యటనకు వస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం పార్వతీపురం చేరుకుంటారని, వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు.

ఇవిఎం పనితీరు ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్



విశాలాంధ్ర-పార్వతీపురం : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం) పనితీరు ప్రదర్శన (డిమానిస్ట్రేషన్) ను కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఇవిఎంలో ఓటు వేసి అది ఏ విధంగా నమోదు అయింది పరిశీలించారు. నాలుగు శాసనసభ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఇవిఎం డిమానిస్ట్రేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. మొబైల్ ఇవిఎం డిమానిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఇవిఎం డిమానిస్ట్రేషన్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఓటరు ఓటు వేసి టాన్ తనిఖీ చేసుకోవాలని ఆయన కోరారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ పీఓ సి. విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు ఇతర అధికారులు తమ ఓటును వేసి పరిశీలించుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి ఆర్. ఉమామహేశ్వరరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి: జనసేన

విశాలాంధ్ర-పార్వతీపురంరూరల్ : రైతులను ఆదుకోవాలని, తక్షణమే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యంను కొనుగోలు చేయాలని, కరువు మండలంగా ప్రకటన చేయాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో రైతుల గోడు వినేందుకు జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి సారథ్యంలోఅడ్డాపుశీల గ్రామ జనసేన నాయకులు అక్కెన భాస్కరరావు ఆధ్వర్యంలోజనసేన తెదేపా నాయకులు కలిసి ధాన్యం రాశులుగా పోసివున్న కల్లాన్నిసందర్శించి నిరసన తెలిపారు. రైతుల కష్టాలను, ఆవేదనను అర్థం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బోనెల గోవిందమ్మ,చిట్లు గణేశ్వరావు,గుంట్రెడ్డి గౌరీశంకర్,బంటు శిరీష్,అన్నాబత్తుల దుర్గాప్రసాద్,కర్రీ మణికంఠ,అంబటి బలరాం,బొండపల్లి జనార్ధన, అనిల్,రాయిపిల్లి రవి, ఆగూరు శ్రీను, గ్రామరైతులు, తెదేపా నాయకులు అక్కెన శివకుమార్,కొప్పెర శ్రీను,గాదాపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో భవిష్యత్ కు

గ్యారంటీ- ఇదిబాబు గ్యారంటీ కార్యక్రమాలు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/పార్వతీపురం: పార్వతీపురం నియోజక వర్గంలోని పలు వార్డులలో, పలుగ్రామాల్లో భవిష్యత్ కు గ్యారంటీ-ఇది బాబు గ్యారంటీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.శుక్రవారం చాలా గ్రామాలలో చేశామని ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు.ఈకార్యక్రమంలలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి,గొట్టాపువెంకట నాయుడు, బార్నాల సీతారాం,నారాయణరావు, గౌరు నాయుడు డాక్టరు భానుప్రసాద్, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేశ్,పోల సత్యనారాయణ, బోను దేవీచంద్ర మౌళి,గోర్లీచంద్రమౌళి, కొల్లి తిరుపతిరావు, అక్కేన శివ కుమార్, గొంగాడ రామ్మూర్తి,జాగాన రవి, బంకపల్లి శివ,దువ్వాన సింహాచలం,వాటక రామారావు,బుడితి శ్రీరాములు, అమరాపు రామకృష్ణ, తాన్నతిరుపతి రావు, దువ్వాన సింహాచలం, బసవ ఉమా శంకర్, బసవధర్మ, గొబ్బూరు శంకర రావు, డొల్లు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

శీతాకాలంలో ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో ఉపశమనం



విశాలాంధ్ర-బెలగాం: శీతాకాలంలో ప్రబలే ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో ఉపశమనం కలుగుతుందని బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. మండలంలో పాపమ్మవలస గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలు ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి తనిఖీలు చేపట్టి మందులు అందజేశారు. ముఖ్యంగా శీతాకాలంలో సంభవించే శ్వాస సంబంధిత వ్యాదులు, వాత, కఫ రోగాలు, జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. గుగ్గులు, అగస్త్య హరితకి చెవన్ప్రాస్, పంచ గుణ తైలం మొదలగు మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యం, ఆవశ్యకతపై అక్కడ ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పద్మ, హైమ, పైడితల్లి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ ఆదేశాలను అనుసరిస్తున్న వైసీపీ నేతలు

చినగుడిపాలలో నేతలకు అల్పాహారవిందు

డీసీసీబీ చైర్మన్ సారథ్యంలో ప్రజలతో మమైకం

విశాలాంధ్ర-వేపాడ : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ నేతలు వై ఏపీ నీడ్స్ జగన్, పల్లె నిద్ర పేరిట ప్రజలతో మమేకమై ఏపీకి జగన్మోహన్ రెడ్డి ఎందుకు అవసరం, ఒక్కో గ్రామానికి గడిచిన నాలుగున్నరేళ్లలో ఎన్ని కోట్లు అవినీతి రహితంగా ప్రజలకు పథకాలు అందించారు,ఆయనను ఎందుకు మళ్ళీ గెలిపించాలి అనే అంశాల ప్రాతిపదికన ప్రజలను చైతన్యపరుస్తూ నిర్వహిస్తున్న సమావేశాలతో మంచి ఫలితాలను సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచిన రామునాయుడు సారథ్యంలో నీలకంఠరాజపురం గ్రామంలోను శుక్రవారం ఉదయం చినగుడిపాల గ్రామంలోనూ ప్రజలను కలసి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి దీవించాలని వైసీపీ నేతలు ప్రజలను కోరారు. అలాగే పార్టీ నియమ నిబంధనల మేరకు శుక్రవారం ఉదయం చినగుడిపాలలో గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు పర్యవేక్షణలో అల్పాహారాలను భుజించారు. అనంతరం గ్రామంలోని పలు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జగన్ పరిపాలనపై అభిప్రాయాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీను,ఆతవ సర్పంచ్ గొంప వేమన రాము, నీలకంఠరాజపురం ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు,పిఏసీఎస్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు, గంది శ్రీరామ్మూర్తి,వైసీపీ నాయకులుబుద్ద అప్పలనాయుడు,గోగాద జగన్నాధం నాయుడు, బొడ్డు శ్రీను, నౌడు శ్రీను,వేచలపు ఈశ్వరరావు, శిరపరపు జగ్గినాయుడు, చీపురుపల్లి రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ మయూరి జంక్షన్, ఆర్ అండ్ బి జంక్షన్ మీదుగా జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ముందుగా గుర్తించి, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడితే, ఎయిడ్స్ ప్రాణాంతకం కాదని అన్నారు. జిల్లాలో 17 చోట్ల హెచ్‌ఐవి పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఎయిడ్స్ పరీక్షల ఫలితాలను రహస్యంగా ఉంచడం జరుగుతుందని, అందువల్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలో ఎస్.కోట, బొబ్బిలి, రాజాం ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇతర జిల్లాలతో పోలిస్తే, జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య తక్కువేనని చెప్పారు. ఎయిడ్స్ నియంత్రణకు తీసుకున్న చర్యలు, అవగాహనా కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని జెసి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ కె.రాణి, ఇతర అధికారులు, సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

అనుసరించిన డీసీసీబీ చైర్మన్, జడ్పీటీసీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట గ్రామ సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ నూతనంగా నిర్మించిన ఇంటిలో శుక్రవారం గృహ ప్రవేశం జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫంక్షన్‌లో శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, జడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు, చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్ దంపతులు హాజరు కాగా వారిని వైసీపీ నేత దండుపాటి సత్తిబాబు సాదరంగా ఆహ్వానించి విందు భోజనం ఏర్పాటు చేసారు. ఈ ఫంక్షన్ లో వారితో పాటు తాడి రాంబాబు, గుమ్మడి నరసింహ మూర్తిమాస్టర్లు, రుద్ర వెంకటరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మారిక రోడ్డు పనుల్లో కదలిక

-కల్వర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన కాంట్రాక్టర్ -స్థానికుల హర్షం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కరకవలస శివారు మారిక గిరిజన గ్రామానికి మంజూరై అసంపూర్తిగా ఆగిపోయిన రోడ్డు పనులకు ఎట్టకేలకు మళ్ళీ కదలిక వచ్చింది.సంబంధిత కాంట్రాక్టర్ గత రెండు రోజుల నుంచి కల్వర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం రోడ్డు ఫార్మేషన్ చేసిన మేరకు 12కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా రెండు కల్వర్టుల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. ఫార్మేషన్ చేసిన రోడ్డును తారు రోడ్డుగా మార్చిన తర్వాత కొండపైకి వెళ్లే దారిని రోడ్డుగా మార్చేందుకు నిర్ణయం చేసినట్లు తెలిసింది. మార్గంలో పెద్దపెద్ద రాళ్లు ఉండడం వల్ల వాటిని బ్లాస్టింగ్ చేయాల్సి ఉంది. ఆ కారణంగా ముందుగా ఫార్మేషన్ చేసిన వరకూ తారు రోడ్డును నిర్మించేందుకు కాంట్రాక్టర్ సన్నాహాలుచేస్తున్నారు. అయితే ఈ రోడ్డునిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ఉన్నప్పటికీ పొరపాటున నిర్ణయించిన ఏడు మీటర్ల వెడల్పును ఏమాత్రం దాటినా వేధింపులు చేయకుండా గిరిజనులకు అన్నీ విధాలా అవసరమైన మారిక రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని కోరుతున్నారు.

బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలు

ఎస్బిసిసి జిల్లా సమన్వయ అధికారి రామకృష్ణ

విశాలాంధ్ర-మెంటాడ : సామాజిక అభివృద్ధిలో అడ్డంకులు అధిగమించాలని సామాజిక మార్పు సమాజానికి ఎంతో అవసరమని బాల్య వివాహాల పట్ల కలుగు అనేక అనర్ధాలు ప్రజలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని సామాజిక పరివర్తన, మార్పు సమాచారం వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి రామకృష్ణ అన్నారు. మండలంలోని శుక్రవారం జయితి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు జేసీ మయూరి అశోక్ సూచనలతో బాల్యవివాహాల నిర్మూలన రక్తహీనతను అధిగమించడం మొదలగు వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఆరోగ్య రంగాలలో ప్రతి విద్యార్థి తమ తమ లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రయత్నించాలని అన్నారు. బాల్యవివాహాల వల్ల టీనేజ్ లో 58 శాతం మంది గర్భిణీలు ప్రసవం సమయంలో చనిపోతున్నారని ఇలాంటి మరణాలను అడ్డుకట్ట వేయాలంటే ఎటువంటి అనర్ధాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరి పైన ఉన్నదని 2006 బాల్య వివాహ నిషేధం చట్టం గురించి తమ తమ గ్రామాలలో ఇరుగుపొరుగు వారికి వివరించాలని ఆయన కోరారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. హిమోగ్లోబి న్ 12 శాతం కంటే తక్కువ ఉంటే రక్తహీనతగా గుర్తించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం గోడ పత్రికలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు మోహన్ రావు, వర్మ , ప్రధాన ఉపాధ్యాయుడు పి రామారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాధికార యాత్ర లకు అపూర్వ స్పందన

జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.సాధికార యాత్ర కు ప్రతి నియోజకవర్గంలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికి వేలాదిగా జనాలు తరలివచ్చి మంచి స్పందనను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసిన నియోజకవర్గంలో గల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీ ముఖ్యంగా సోషల్ మీడియా కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరి గా మాటలకు పరిమితం కాకుండా జగన్ మోహన్ రెడ్డి గారు రాజ్యాంగ స్ఫూర్తితో స్వతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నిజమైన సామాజిక న్యాయాన్ని పాటించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కలిపించి పేదలందరి అభ్యున్నతికే ఎంతగానో కృషి చేస్తున్నారనీ,అందువల్లనే ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. తమ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని, కనుకనే ప్రజలు నుంచి మంచి స్పందన. వచ్చిందన్నారు.ఈ నెల నుంచి పరిపాలన రాజధానిలో కార్యకలాపాలు మొదలుపెట్టడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖకు తరలి రాబోతున్నారని తెలిపారు.డిసెంబర్ 15 నుంచి సచివాలయం స్థాయిలో జరగబోయే ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 15 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్ ,బ్యాట్మెంటన్ పోటీలు మొదటిగా సచివాలయ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, చివరగా రాష్ట్రస్థాయిలో జరుగుతాయని తెలిపారు. వివిధ స్థాయిలో జరగే ఈ ఆటల పోటీలకు మొత్తంగా 12 కోట్ల రూపాయలు నగదును బహుమతి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మీడియా సమావేశంలో పలాస నియోజకవర్గ పరిశీలకు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు) పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులు, ట్రాన్స్ జెండర్లతో సహపంక్తి భోజనం

వారిలో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు వైద్య ఆరోగ్యశాఖ వినూత్న ప్రయత్నం

విశాలాంధ్ర-విజయనగరం : హెచ్ఐవి బాధితులు, ట్రాన్స్ జెండర్ల పట్ల సమాజంలో వివక్షత పోగొట్టి వారు కూడా సమాజంలో ఇతరులతో సమాజంలో కలసి జీవించేందుకు అనువైన పరిస్థితులు ఏర్పరచే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని లెట్ కమ్యూనిటీస్ లీడ్ అనే నినాదంతో ఈ ఏడాది నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని హెచ్.ఐ.వి. బాధితులు, ట్రాన్స్‌జెండర్లతో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా క్షయ, కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.కె.రాణి, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్ తదితరులు పాల్గొని వారితో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.ఎన్.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఆర్.అచ్యుత కుమారి, పాజిటివ్ నెట్‌వర్క్ సంస్థ ప్రతినిధి పద్మ, ట్రాన్స్‌జెండర్ల సంఘం అధ్యక్షురాలు మీనాకుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చిన్నచూపు తగదు

వేపాడ: ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధని, ఎయిడ్స్ బారిన పడిన వ్యక్తులను చిన్న

చూపు చూడడం తగదని జి.జే కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ సాంబశివరావు హితవు పలికారు. మండల కేంద్రమైన వేపాడ జీ.జే. కళాశాలలో ప్రిన్సిపాల్ కె. అప్పారావు సూచనల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల తో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ సాంబశివరావు మాట్లాడుతూ ఎయిడ్స్ సోకిన వారిని వేరు బావతో చూడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పిడి కే.పైడిబాబు, తెలుగు లెక్చరర్ మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మించాలి

కొత్తవలస : ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని వియ్యంపేట గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.జయశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె పాఠశాల విద్యార్థులు, సిబ్బందితో కలసి ఎయిడ్స్ నియంత్రణ ర్యాలీ చేపట్టారు. దేశంలో ఎయిడ్స్ నియంత్రణ చర్యలు పకడ్బందీగా అమలవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువకల్లో అవగాహన, చైతన్యం రావాలన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

జామి: ప్రపంచ ఎయిడ్స్ దినో త్సవ సంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జామిలో వైద్యాధికారి డాక్టర్ ఆర్.సామ్రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం

ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని చేదించి, ఎయిడ్స్ గురించి చర్చించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గ్రామవీధుల్లో ఎయిడ్స్ సంబంధిత నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ఫ్లోరెన్స్, భవాని, ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల: ఎయిడ్స్ వ్యా ధిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ సూచించారు.శుక్రవారం నెల్లిమర్లలో అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎయిడ్స్ నియంత్రణకు తీసుకున్న చర్యలు, అవగాహనా కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని పూసపాటిరేగ గ్రామంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీలో ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఉద్యోగులు స్థానిక విద్యాలయల విద్యార్థులు పాల్గొన్నారు. ..

జగనన్న కాలనీల నిర్మాణంలో దృష్టి సారించండి

మండల ప్రత్యేకాధికారి రాంగోపాల్

విశాలాంధ్ర-జామి: మండలంలోని లబ్దిదారులకు కేటాయించిన జగనన్న కాలనీలలో ఇళ్ళను పూర్తిచేసేందుకు అందరూ సంయుక్తంగా కృషిచేయాలని మండల ప్రత్యేకాధికారి రాంగోపాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలపై కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జగనన్న కాలనీల నిర్మాణంపై రాష్ట్ర హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైధీన్‌తో జరిగిన సమావేశం వివరాలను రాంగోపాల్ వివరించారు. లబ్దిదా రులకు అన్నివిదాలా ప్రభుత్వ సహకారం అందిస్తున్నా నిర్మాణానికి ముందుకు రాకపోవడంపై తగిన దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం డిసెంబర్ 1నుంచి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేకరకు మెగా కంప్లీషన్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి నెలలోపు మరికొన్ని గృహాలు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. అందులో భాగంగా రెండు రోజుల్లో మొబైల్ యాప్ ఇవ్వడం జరుగుతుందని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు తగిన లక్ష్యాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహాల ప్రస్తుతం స్టేజ్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయని వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. నిర్మాణాలు చేసేందుకు అయిష్టత చూపితే వారి పట్టాలను రద్దు చేయాలని, ఇప్పటి వరకు ఇచ్చిన రుణాలను వసూలు చేస్తామని లబ్దిదారులకు చెప్పాలని సూచించారు. ప్రతీరోజూ తమ ప్రోగ్రాస్‌ను అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరిలో గృహ ప్రవేశాలు జరగాలన్నారు. సమావేశం అనంతరం జామిలోని దొండపర్తిలో జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణ పరిస్థితిని స్వయంగా పరిశీలించి సమస్యను తెలుసుకున్నారు. ఈసమావేశంలో జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ,వైస్‌ఎంపిపి గేదెల వెంకటరావు, ఎంపిడివో ఎం.సతీష్‌తోపాటు ఇవోపిఆర్‌డి శ్రీదేవి,హౌసింగ్ ఎఇ సిహెచ్ వెంకటరావు,వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళు నిర్మించని లబ్దిదారులు పట్టాలు రద్దు

జిల్లా పంచాయతీ అధికారి ఎల్ఎన్ వి శ్రీధర్ రాజా

విశాలాంధ్ర-మెరకముడిదాం: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా మండలం లో జగనన్న ఇళ్ళు మంజూరు అయిన ప్రతీ ఒక్కరూ సకాలంలో ఇళ్ళు నిర్మించని పక్షంలో పట్టాలు రద్దు చేయటం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజా అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం రత్నం అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, గ్రామకార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లుతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రాజా మాట్లాడుతూ మండలానికి నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద జగనన్న ఇళ్ళ లేఅవుట్, సొంత స్థలంలో ఎన్ని ఇళ్ళు మంజూరు అయ్యాయి, ఏ దశలో వున్నాయని గృహనిర్మాణ శాఖ ఏఇ వెంకటరమణ అడిగారు. అందుకు ఏ ఇ సమాధానమిస్తూ మండలానికి 1,972 ఇల్లులు మంజూరు అయ్యాయని, వీటిలో లే అవుట్ 396, సొంత స్థలాలులో 1,576 ఇల్లులు కేటాయించటం జరిగిందన్నారు. అయితే ఇంతవరకు లే అవుట్ లో 185, సొంత స్థలాల్లో 1,201 ఇల్లులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగతా ఇల్లులు పునాదులు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్, స్లాబ్ లెవెల్ లో వున్నాయని తెలిపారు. ఇంతవరకు ఇళ్ళు నిర్మాణాలు ప్రాప్తి మేరకు బిల్లులు చెల్లించటం జరిగిందని వివరించారు. అనంతరం శ్రీధర్ రాజా మాట్లాడుతూ ఇంతవరకు ఇల్లులు ప్రారంభించని, పునాదులు వరకు నిర్మించి నిలుపుదల చేసిన లబ్దిదారులును గుర్తించి నిర్మాణాలు పూర్తి చేసే విధంగా గ్రామకార్యాదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు హౌసింగ్ శాఖ కృషి చేయాలన్నారు. ఇళ్ళు సకాలంలో నిర్మించని లబ్దిదారులును గుర్తించి ఆ నివేదిక తమకు సమర్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఇళ్ళు నిర్మించని లబ్దిదారులు పట్టాలును రద్దు చేయటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నాడు నేడు పథకం కింద మంజూరు అయిన భవనాలును కూడా సకాలంలో పూర్తి చేయాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కె శివరామ కృష్ణప్రసాద్, గ్రామకార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, మండల స్థాయి అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం2 నెలల్లోగా పూర్తి చేయాలి



విశాలాంధ్ర-గరివిడి: మండలంలో స్థానిక హౌసింగ్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న ఇళ్ల నిర్మాణం గురించి., స్పెషల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ., మన మండలంలో పెండింగ్‌లో ఉన్న 398 గృహాలు (పునాది మరియు గోడల వరకు వచ్చి ఆపేసినవి) 2 నెలలు లో అనగా డిసెంబర్ 1 నుండి జనవరి 31 లోపు., ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు.., ఎంపీపీ ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు, ఎంపీడిఓ జి భాస్కరరావు., ఏపీఓ, హౌసింగ్ ఎఈ సాగర్., సచివాలయం సిబ్బంది (ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు) పాల్గొన్నారు.

మండలానికి 25 యూనిట్లు మంజూరు లక్ష్యం

డిఆర్ డిఏపిడికిరణ్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-గరుగుబిల్లి: ప్రభుత్వం మంజూరుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డీఆర్‌డిఏ) పెద్దింటి కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో పీఎంఈజీపి పథకంలో గ్రామైక్య సంఘంఆధ్వర్యంలో మంజూరుచేసిన వరినూర్పుడు యంత్రంను శుక్రవారం ప్రారం భించారు. అనంతరం జరిగిన సమావేశంలో పీడీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దళాయివలస గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో వెల్డింగ్ యూనిట్ ను మంజూరు చేశామన్నారు.అదే విధంగా సుంకి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మిఠాయి దుకాణం ఏర్పాటుకు ఐదు లక్షల రూపాయలు రుణ సౌకర్యం మంజూరుచేశామన్నారు.గొట్టివలస గ్రామానికి సంబంధించి టైలరింగ్ యూనిట్ ను గ్రామైక్య ఆధ్వర్యంలో మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో డిపిఎం ప్రవీణ్‌కుమార్,వైయస్సార్ క్రాంతిపదం ఏపిఎం పెద్దిరెడ్ల అప్పల నాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, వి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ జిల్లా శాఖ ఏర్పాటు

చైర్మన్ గా కె ఆర్‌కె రాజు

విశాలాంధ్ర-విజయనగరం : మానవతా స్వచ్ఛంద సాంఘిక సేవ సమితి విజయనగరం శాఖ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. పట్టణంలోని పివిజి రాజు క్షత్రియ కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రరెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ కు ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు 110 శాఖలు న్నాయని తెలిపారు. విజయనగరం శాఖ ప్రారంభం తో అన్ని జిల్లాల్లో సంస్థ శాఖలు ఏర్పడ్డాయని ఆనందం వ్యక్తం చేసారు. ఆపదలో ఉన్నవారికి కన్నీటి బొట్టు తుడిచే సంస్థ గా మానవత సంస్థ పేరొందిందని పేర్కొన్నారు. చనిపోయిన వారి అంతిమ సంస్కారానికి ఫ్రీజర్ బాక్స్ లు శాంతి రథాలు ఇవ్వటం తో పాటు విద్యా వైద్య రంగాలలో ఆర్థిక సహాయం పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకి కెరీర్ గైడెన్స్ వంటి సేవలు చేస్తామని ఆయన చెప్పారు. విజయనగరం శాఖ ప్రారంభోత్సవ సందర్భం గా పేదలకి చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాల విస్తరణ రాష్ట్ర కన్వీనర్లు సాగిరాజు జానకిరామ రాజు కోడూరు రాధా పుష్పవతి రామాంజనేయులు సత్యనారాయణ దీనంకొండ కృష్ణంరాజు దీనంకొండ పావని మురళీకృష్ణం రాజు విజయనగరం క్షత్రియ పరిషత్ కార్యదర్శి పి సీతా రామ రాజు, కోశాధికారి గొట్టుముక్కల రామరాజు తదిత రులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికైంది. అందులో చైర్మన్. కె ఆర్ కె రాజు, కో చైర్మన్. టిఎల్ ఎన్ మూర్తి, డైరెక్టర్ గా టి ప్రసాద్ పట్నాయక్ , అధ్యక్షులు గా భోగరాజు సూర్యలక్ష్మి, కార్యదర్శి గా భేరి రాధికా రాణి, కోశాధికారి గా రెయ్యి శంకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా నాగేశ్వర రావు, సూర్య నారాయణ, గోపి, బోనీ అప్పా రావు తదితరులు పదవి ప్రమాణం చేశారు.

బాడాం లో దాహం కేకలు

సంవత్సరాలు నుండి గ్రామాన్ని పీడిస్తున్న మంచినీటి సమస్య

తూతూ మంత్రంగా జలజీవన్ మెషిన్ పథకం

విశాలాంధ్ర- మెరకముడిదాం: మండలంలో గల కొండలావేరు పంచాయతీ మధురగ్రామం బాడాంలో జల జీవన్ మిషన్ పథకం కింద మూడు నెలల నుండి పనులు చేపట్టినప్పటికీ ఇప్పటికీ కంప్లైంట్ కాని వైనం. జలజీవన్ మిషన్ రాకముందు, ఇంటింటి కొళాయి పైపులైను ఉండేది, పాత కొలయ పైపులైను తప్పించారు, కొత్తగా ఇంటింటి కొల్లాయి పైపులైన్లు సరిగా వేయకపోవడం వలన గ్రామస్తులు త్రాగటానికి మంచినీళ్ల లేక చాలా ఇక్కట్లు పడుతున్నారు, గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్రప్రభుత్వం ఏటా లక్షలాది రూపాయలు కేటాయిస్తున్న ప్రకటించినప్పటికీ నేటికి అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య అధికంగా కనిపిస్తుంది. అధికారులకు తెలియపరిచినప్పటికీ కాంట్రాక్టర్లు కొంతమంది వచ్చి తూ తూ మంత్రంగా పనులు చేపట్టడం తర్వాత వదిలేయడం, సమస్య పరిష్కారం కాకపోవడం గ్రామస్తులు మంచినీరు కోసం చాలా ఇక్కట్లు పడుతున్నారు. సుమారుగా 200 కుటుంబాలు ఉన్నప్పటికీ ఒక చేతి బోర్ మాత్రమే ఉన్నది. అది ఇప్పుడు కొంతమందికి ఉపయోగపడగా కొంతమంది ఇంటి బోర్లు ఉన్న వారిని ఆశ్రయించి త్రాగునీరు తెచ్చుకోవలసిన పరిస్థితి నెలకొంది. ఇంత దారుణంగా మంచినీటి సమస్య ఉన్న అధికారులకు పాలకులు చీమ కుట్టినట్లుగా అనిపించకపోవడం ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వేసిన బోరు నుండి పైపులైన్ వేసి సమస్య పరిష్కరిస్తారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఓటర్ నమోదు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గరివిడి: జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఆదేశా ప్రకారం ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం ఉందని వాటిని మండలంలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ టి.గోవిందు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామంలోనూ బి.ఎల్.ఓ లు పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంట ల నుంచి సాయంకాలం 5 గంటలవరకు అందుబాటులో వుంటారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరు జాబితాలో వున్న వివరాలలో తప్పులు అనగా ఇంటి పెరు, వయస్సు, ఇతర దోషాలు ఉంటే సవరిస్తారు. మీ ఇంట్లో 17 సం,, నుండి 18 సం,, ని%శీ%డిన వారున్నా వారిని కొత్త ఓటరు గా నమోదు చేస్తారు. ఎవరి ఇంట్లో అయినా చనిపోయిన వారున్న, ఒకరికి రెండు లేదా మూడు ఓట్లు ఉన్న వాటినీ తొలగిస్తారు. మీరూ ఇతర ప్రాంతాల నుండీ ఈ ప్రాంతానికి ఇల్లు మారితే అక్కడ వున్న మీ ఓటును ఈ ప్రాంతానికి బదిలీ చేస్తారు. కావున బూత్ స్థాయి అధికారికి సహకరించి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ప్రక్రియను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట పట్టణంలో గల పలు బూతుల్లో శుక్రవారం జరుగుతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్ పరిధిలో ఉన్న భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ప్రక్రియను శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దగ్గరుండి పరిశీలించారు. ఎస్.కోటలోని శ్రీనివాసకాలనీ పరిధిలో 16వ బూత్ కన్వీనర్ కోరువాడ రమేష్, 17వ బూత్ కన్వీనర్ గుడుపు బ్రహ్మాజీ, పందిరప్పన్న జంక్షన్ ఏరియాలో 20వ బూత్ కన్వీనర్ ములగపాక అప్పారావు, 21వ బూత్ కన్వీనర్ కె.ఆదిలక్ష్మి, వనవే ట్రాఫిక్ జంక్షన్, మోపాడ వీధి నందు 29వ బూత్ కన్వీనర్ రొంగలి రమణ పరిధిలో జరుగుతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో పథకాల గురించి మాజీ ఎమ్మెల్యే లలితకుమారి వివరించారు. నమోదు చేసుకున్న వారికి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ప్రక్రియలో శృంగవరపుకోట నియోజకవర్గం రాష్ట్రంలో 63వ స్థానంలోనూ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ఈ విధంగా నిరంతరం కృషి చేస్తున్న క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని ఆదేశించారు. డిసెంబర్ 9వ తేదీన ఓటరు లిస్టు ఫ్రీజ్ చేస్తారు. కావున డ్రాఫ్ట్ నందు కొత్తగా వచ్చిన ఓటర్లు, తీసివేసిన ఓటర్లు త్వరగా పూర్తిచేసి, కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ కాపుగంటి శ్రీనివాసు, బూత్ కన్వీనర్లు ములగపాక అప్పారావు, రొంగలి రమణ, బోనంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ లో కొండవెలగాడ విద్యార్థులకు బంగారు పతకాలు



విశాలాంధ్ర-నెల్లిమర్ల: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో పతకాలు సాధించిన విద్యార్థునులని శుక్రవారం అభినందించారు. కర్నూలులో ఈనెల 23,24,25 తేదీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో విద్యార్థులు పతకాల పంట పండించారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 65 కేజీల విభాగంలో జీనపాటి దేవిశ్రీ, 40 కేజీల విభాగంలో వల్లూరి రమాదేవి బంగారు పతకాలు సాధించారు. వీరు త్వరలో బీహార్ రాష్ట్రం పాట్నాలో నిర్వహించనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు పతివాడ శ్రీనివాసరావు చెప్పారు. అలాగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ త్రోబాల్ పోటీలకు అండర్ 17 విభాగంలో ఎన్ని లోకేష్ అర్హత సాధించారని చెప్పారు. క్రీడాకారులను హెచ్ఎం వి జ్ఞాన శంకర్, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ అభినందించారు.

బోలేరో వాహనం బోల్తా..

బోల్తాకొట్టిన వాహనంలో గంజాయి బస్తాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని బొడ్డవర-తాటిపూడి ప్రధాన రహదారిలో దొర్లపాలెం గ్రామం వద్ద ఒక బోలేరో వాహనం బోల్తా పడింది. శుక్రవారం రాత్రి పలువురు స్థానికుల ద్వారా తెలిసిన వివరాలు ప్రకారం..వెంబడిస్తున్న ఎస్.కోట ఎస్ఈబీ పోలీసులను తప్పించుకునే క్రమంలో అతి వేగంగా వెళ్తున్న బోలేరో వాహనం దొర్లపాలెం వద్ద బోల్తా కొట్టింది. ఆ వాహనంలో సుమారు 300కేజీల గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు సమాచారం. ఎస్.ఐ తారకేశ్వరరావు, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విశ్వబ్రాహ్మణ కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం పార్వతీదేవి కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన విస్వబ్రామ్మనుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుత 50 యేళ్ల దాటిన విశ్వబ్రాహ్మణులకు పింఛను మంజూరు కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు మిమ్మల్ని కనీసం గుర్తించక పోతే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతీ ఒక్క కుటుంభానికి కూడా న్యాయం జరగడమే కాకుండా మీ అందరికీ కూడా ఎల్లప్పుడు అండగా నిలిచి మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ యిందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, సంఘం అధ్యక్షులు కంచరాపు మోహనరావు, శంకరరావు పాల్గొన్నారు.

గెడ్డలుప్పిలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గెడ్డలుప్పి గ్రామసచివాలయంలో శుక్రవారం సాయంత్రం గ్రామ సచివాలయం దగ్గర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ ఫైన్ బోర్డును ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఈఓ పిఆర్డీ కుమార్ వర్మ, సర్పంచులు అల్లు తిరుపతిరావు, రెడ్డి అప్పలనాయుడు, సెక్రెటరీలు మోహనరావు, గౌతమిలు, సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రారంభం చేశారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.అక్కడనుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు. అనంతరం ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన నాయకులు ఎగుర వేసారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాల ద్వారా గత నాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారా రూ.20 కోట్ల 90 లక్షల 30వేల రూపాయల పథకాలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు.రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలు చెందిన ప్రజాప్రతినిదులు రామకృష్ణ, నారాయణరావు, అప్పలనాయుడు, పాటూరు సత్యనారాయణ, కర్రి శ్రీరాములు, కొట్నాన రత్నాకర్,చౌంగల కిరణ్, పోల ఈశ్వర నారాయణ,ఆర్వీ పార్థసారథి, శ్రీనివాసరావు, కిరణ్ ఎగిరెడ్డి గోపాల్, రమణమూర్తి, కలిగి వెంకయ్య, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాపమ్మవలసలో ఊచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పాపమ్మవలస గ్రామంలో శుక్రవారంనాడు బూర్జ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి.హేమాక్షి ఆధ్వర్యంలో ఉచితఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించారు. ముఖ్యంగా వాతకత రోగాలు, శ్వాస సంబంధితరోగాలు, జీర్ణ సంబంధిత వ్యాధులు మొదలగు వాటికి తనిఖీలు నిర్వహించి మందులు అందజేసారు.గుగ్గులు, అగస్త్య హరితకి చెవన్రాస్ పంచ గుణ తైలం ఇవ్వటం జరిగినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గౌరునాయుడు, స్టాఫ్ పద్మ హైమ ,పైడితల్లి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - గజపతినగరం : భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు శుక్రవారం మధ్యాహ్నం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భూమిలేని నిరుపేదలకు పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు అసైన్డ్ భూములకు యాజమాన్యపు హక్కు కల్పించే ఘనత జగన్ కే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డిఓ సాయి శ్రీ జడ్పిటిసిలు రాపాక సూర్య ప్రకాష్ రావు గార తౌడు రాజేశ్వరి ఎంపీపీలు జ్ఞాన దీపిక చల్లా చల్లం నాయుడు గేదెల సింహాద్రి అప్పలనాయుడు ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు వైసీపీ నాయకులు బూడి వెంకటరావు సామంతుల పైడిరాజు కరణం ఆదినారాయణ మండల సురేష్ గేదెల జగదీష్ రెడ్డి పద్మావతి తాసిల్దార్ అరుణ్ కుమారి ఎంపీడీవో కిషోర్ కుమార్ మూడు మండలాల సర్పంచులు భూమిలేని నిరుపేదలు పాల్గొన్నారు.

సాగు సమస్యలు పరిష్కారానికే వ్యవసాయ సలహా మండలి

విశాలాంధ్ర - పాచిపెంట : గ్రామస్థాయిలో సాగు చేస్తున్న పంటలలో రైతు సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారం దిశగా కృషి చేయడం కోసమే గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ప్రతినెలా మొదటి శుక్రవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని గురువు నాయుడుపేట గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొట్టాపు ముత్యాల నాయుడు అన్నారు రైతు భరోసా కేంద్రాల పరిధిలో అందు బాటులో ఎరువులు విత్తనాల తో పాటుగా పురుగుమందులను కూడా అందించాలని తెలిపారు ఉప చైర్మన్ కొరిపిల్లి రవీంద్ర నాథ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కూడా ప్రోత్స హించాలని రైతు భరోసా కేంద్రాలలో కషాయాలు అందుబాటులో ఉండేటట్లుగా చూడాలని తెలిపారు పంట దిగుబడితో పాటు నేల ఆరో గ్యాన్ని కూడా కాపాడుకోవడం రైతుకు ఎంతో ముఖ్యమని అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా ప్రభుత్వం 40% రాయితీపై పప్పు మరియు పిండి మిల్లులు అంది స్తుందని రైతులు వినియోగించు కోవాలని కోరారు అలాగే 40% రాయితీపై అపరాలు సిద్ధంగా ఉన్నాయని రబీ సీజన్ కి కావలసిన ఎరువులు కూడా రైతు భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉంచడం జరిగిందని అలాగే నాలుగు ఐదు మరియు ఆరవ తేదీలలో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున కోతలను వారం రోజులు పాటు వాయిదా వేసుకోవాలని రైతులకు ఈ విషయమై తెలియ జేయాలని వ్యవసాయ సహాయ కులు ఆదేశించారు మొక్కజొన్న సాగులో కత్తెర పురుగు ఎక్కువగా నష్టపరుస్తుందని నివారణ చర్యలను రైతులకు తెలియ జేయాలని కోరారు అలాగే పత్తి పంట ను డిసెంబర్ నెల ఆఖరికి పూర్తి చేసి పంట తీసివేయాలని లేనియెడల గులాబీ రంగు కాయ తొలుచు పురుగు ఆశించే ప్రమాదం ఉందని తెలిపారు ఈ కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ మరియు సలహా మండలి సభ్యులు వెంకట్రావు ఈశ్వర రావు మరియు సత్యవతి మరియు రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్..

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ఆర్టీసీ డిపో పరిధి పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేశారు. ఈ స్కీమ్ జామి - విజయనగరం, తాటిపూడి-విజయనగరం, కొట్యాడ- విజయనగరం, గుమ్మకోట రూట్లలో ప్రవేశపెట్టినట్లు స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ తెలియజేశారు. ఇందులో భాగంగా నవంబర్ 16 నుంచి ప్రయాణించిన వారికి శుక్రవారం బస్టేషన్ ఆవరణలో సిబ్బంది, ప్రయాణికుల సమక్షంలో డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలు : గుమ్మకోట గ్రామానికి చెందిన భవాని 6309456057, జామి గ్రామానికి చెందిన ఆర్.వి.ప్రణీత్. 9182790768, తాటిపూడికి చెందిన జె.తేజేశ్వరరావు 70131 65117, కొట్యాడకు చెందిన ఎస్.సత్య 8332031416లు లక్కీ డ్రాలో ఎంపి కయి బహుమతులు అందు కున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ డిపో నుంచి భవాని దీక్ష విరమణకు, అలాగే డిసెంబర్ 3వ తేదీ, 10వ తేదీన పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక పలు గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి డిపో అభివృద్ధికి దోహద పడవలసినదిగా కోరారు.

ఓటరు జాబితా సవరణ ప్రకియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరు జాబితా తయారీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. డిసెంబర్ 29 కల్లా ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఫారం 6, ఫారం 7, ఫారం 8 పరిశీలన, పరిష్కరించడం, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించడం పూర్తి చేసి ఆరోగ్యకర ఓటరు జాబితా సిద్ధం చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారినందరినీ ఓటర్లుగా చేర్చడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, కెఆర్.సిసి డిప్యూటీ కలెక్టరు జి.కేశవనాయుడు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - సీతం పేట : ఐటిడిఏలో శుక్రవారం ఆడ దాం ఆంధ్ర లోగో ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పేరుతో ఈనెల 15 నుంచి సచివాలయ స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, కావున యువత అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం డీఎస్డీవో వెంక టేశ్వర్లు, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయా నందం, పీడీ, పీఈటీలు గాంధీ, బుజ్జి పాల్గొన్నారు.

ఒంపల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - గజపతినగరం : బోండపల్లి మండలం లోని ఒంపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. పార్టీ ఆదేశాల మేరకు మినీ మేని ఫెస్టోను కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరించారు. అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర - బెలగాం : విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను ఈ నెల 3వ తేదీన నిర్వహి స్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి ఐటిడిఎ గిరి మిత్ర సమావేశ మందిరంలో జరుగుతుందని చెప్పారు.

వైఎస్ఆర్ క్రాంతి పథంపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - గరివిడి : మండలంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్‌లో ఆర్‌డిఎ - వైఎస్ఆర్ క్రాంతి పథం సమీక్షా సమావేశ కార్యక్రమం జరిగినది.., ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని., అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులందరు జీవనోపాదులు మెరుగుపరుచుకొనేటట్లు చెయ్యాలి పీఎంఈజీపీ అలాగే పీఎంఎఫ్ఎంఈ ద్వారా యూనిట్లు పెట్టుకోవాలి.., అదే విధంగా స్త్రీ నిధి., ఉన్నతి మరియు సంఘంలో ఉన్న పొదుపు., అంతర్గత అప్పులు ఇవ్వడం మొదలగు వాటి ద్వారా ఋణాలు మంజూరు చేయించాలి. అలాగే "మహిళా మార్ట్" ని కూడా మంచిగా నడిపించుకోవాలి అని తెలిపి సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3 మండలాల గరివిడి., చీపురుపల్లి., మెరకముడిదాం) ఎపీఎంలు. సిసిలు.., వివో‌ఏ లు., సమాఖ్య అధ్యక్షులు., ఏపీడి డిఆర్డిఎ కె సావిత్రి., ఏరియా కో ఆర్డినేటర్ బి బంగారమ్మ., స్త్రీ నిధి ఎజిఎం., డీపీఎం ఫైనాన్స్., డీపీఎం (చేయూత)., డీపీఎం ఎల్ హెచ్., డీపీఎం లైవ్ స్టాక్.,తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర - గరుగుబిల్లి : ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డీఆర్‌డిఏ) పెద్దింటి కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో పీఎంఈజీపి పథకంలో గ్రామైక్య సంఘము ఆధ్వర్యంలో మంజూరు చేసిన వరినూర్పుడు యంత్రమును శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావే శంలో పీడీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దళాయివలస గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో వెల్డింగ్ యూనిట్‌ను మంజూరు చేశామన్నారు. అదే విధంగా సుంకి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మిఠాయి దుకాణము ఏర్పాటుకు ఐదు లక్షల రూపాయలు రుణ సౌక ర్యమును మంజూరు చేశామన్నారు. గొట్టివలస గ్రామానికి సంబంధించి టైలరింగ్ యూని ట్ ను గ్రామైక్య ఆధ్వర్యంలో మంజూరు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో డిపిఎం ప్రవీణ్ కుమార్, వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం పెద్దిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, వి.లక్ష్మణరావు, కింజగి కృష్ణ, బొంగు రామి నాయుడు, చింతాడ ప్రసాద్, కొప్పర రమేష్, వివోఏలు బొబ్బిలి జ్యోతి, గొట్టాపు జ్యోతి, ఇజ్జు రోతు గౌరి, కైంకర్యం కిరణ్ మై,వాలేటి పావని తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం....తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర - వంగర : మండలంలో అరసాడ సెంటర్ వద్దను 108 వాహనంలో గర్భిణీ పండంటి బిడ్డకుజన్మనిచ్చింది. శుక్రవారం నాడు వంగర మండలానికి సంబందించిన 108 వాహనంలో మన్యం జిల్లా, బలిజిపేట మండలం వంగర సమీపాన గల పెదగలావెల్లి గ్రామానికి చెందిన దళపతి పార్వతీ (29) నిండు గర్భిణికు తొమ్మిది నెలలు నిండడంతో ఈ రోజు ఉదయం పురిటి నొప్పులు అదికం కావ టంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. వంగర లో ఉన్నటువంటి 108 వాహనం ను సిబ్బంది వెంటనే గలావిల్లి గ్రామంలోని గర్భిణి ఇంటికి వెళ్లిన 108 వాహనం, సిబ్బంది గర్భిణీని 108 వాహనంలో రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఈ మండలం అరసాడ గ్రామం సెంటర్‌లో పార్వతికి పురిటి నొప్పులు అధికమయ్యాయి. విపరీతమైన నొప్పులు కావడంతో 108 స్టాఫ్ వాహనాన్ని రహదారి పక్కననిలుపుదల చేశారు. 108 సిబ్బంది ఈ యం టీ ఆలుబిల్లి జగదీష్, పైలట్ ఎం శ్రీనివాసరావులు గర్భిణీ కుటుంబ సభ్యుల సహాయంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేశారు. దీంతో గర్భిణీ పార్వతి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డను బూరాడ లోని ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి బిడ్డను పరిశీలించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 వాహన సిబ్బందినీ గర్భిణీ కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వైద్యులు అభినందించారు.

శని,అది వారాలలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక ప్రచారం : ఎమ్మార్వో బంగార్రాజు

విశాలాంధ్ర - భోగాపురం : నూతన ఓటర్ల నమోదుకు శని, ఆదివారాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వ హిస్తున్నామని తహసీల్దార్ చింతా. బంగార్రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలలో మార్పులు,చేర్పులు అత్యంత ప్రామాణికంగా చేపట్టామని తెలిపారు. ఈ నెల 2,3 తేదీలలో అందరు బూత్ లెవెల్ అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉం టారని, ఇంకా ఎవరైనా ఓటరుగా నమోదు కాక పోయినా, అలాగే ఓటర్ల జాబితాలలో మార్పులు, చేర్పులు కొరకు సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి నూతన ఓటర్ల నమోదు, ఓటర్లు మార్పులు, చేర్పులు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి

విశాలాంధ్ర - సీతానగరం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమును రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వివరించారు. శుక్రవారం మండలంలోని జగ్గు నాయుడుపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాల ద్వారా గత నాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారా కోట్లాది రూపాయల పథకాలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు.రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన, ప్రజా ప్రతినిదులు, నాయకులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు ప్రజాచైతన్యమే మార్గం..

విశాలాంధ్ర - కురుపాం : హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు ప్రజల్లో మరింత చైతన్యం రావాలని అందుకోసం యువత ,వివిధ సంఘాల ప్రతినిధులు క్రృషిచేయాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా శోభారాణి కోరారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ ఎ.మోహన రావు ఆధ్వర్యంలో కె.టి.ఆర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులుతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖవ్యాధులు, హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహనా కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. 2023 ఎయిడ్స్ దినోత్సవం నుంచి ప్రజాసంఘాలు /యువత ద్వారా మరింత చైతన్యం కలిగించాలని రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ తీర్మానం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ సుకృత, ల్యాబ్ టెక్నిషియన్లు ప్రవీణ్, అనీల్, చల్లారావు, వైద్య సిబ్బంది, ప్రిన్సిపాల్ కె.తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



శృంగవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు మాట్లాడుతూ ఎయిడ్స్ ఒక ప్రాణాంతక వ్యాధి అని, దీని పైన అవగాహన లేకపోవడంతో ప్రజలు తరచూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని తెలిపారు. నేటికి చాలామందికి హెచ్ఐవీ, ఎయిడ్స్ మధ్య వ్యత్యాసం తెలియదన్నారు. ఈ కారణంగా వారు సరైన చికిత్స పొందడంలో ఆలస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొల్ల ఈరన్న మాట్లాడుతూ ఎయిడ్స్ అనే వ్యాధి.. హెచ్ఐవీ అనే వైరస్ వల్ల కలుగుతుంది. ఎయిడ్స్ తో బాధపడే రోగులలో తెల్ల రక్త కణాలు చాలా తక్కువగా ఉండుట వలన వారి రోగనిరోధక వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. హెచ్ఐవీని ఈ మార్గాల ద్వారా నివారించవచ్చునని తెలిపారు. డాక్టర్ వద్దకు వెళ్ళేటప్పుడు కొత్త సూదిలను మాత్రమే వాడే విధంగా చూసు కోవాలి. పచ్చబొట్లు వేయించుకునేటప్పుడు కూడా పచ్చ బొట్లు వేసే పరికరం పరి శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి. క్షవరం చేసుకునేటప్పుడు కూడా కొత్త బ్లేడు వాడాలని సూచించారు. ఎన్సీసీ ఆఫీసర్ పి.భాస్కరరావు మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధికాదని కావున ఎయిడ్స్ సోకిన వారిని అవమానించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అప్పలరాజు, హైమావతి, డాక్టర్. ప్రసాద్, సురేష్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ విద్యార్థులు, కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

గజపతినగరం : ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలని గజపతినగరం ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర కుమార్ కోరారు శుక్రవారం పురస్కరించుకొని గజపతినగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఎయిడ్స్ ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెర్లాం : ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం తెర్లాం పిహెచ్ సి నందు ర్యాలీ జరిగినది. ఈ కార్యక్రమం లో డా. రెడ్డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరు కూడా అవగాహన కలిగి ఉండాలి. ఇది ముఖ్యంగా విశ్రుత శృంగారం చేస్తున్నా వారికి, కలుషిత సూదులు, సిరంజీలు వాడటం ద్వారా, ఎయిడ్స్ వ్యాధి గల తల్లి నుండి పుట్టబోయే బిడ్డలకు ఈ వ్యాధి సంక్రమిస్తుంది కావున ప్రజలందరూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి. ఈ వ్యాధి పాజిటివ్ గల వారిని ముట్టుకోవటం వలన లేదా కలిసి భోజనం చేయటం ద్వారా గాని మరియు కలిసి ప్రయాణం చేయటం ద్వారా వ్యాధి రాదు. ఈ కార్యక్రమం లో డి.దివ్య భారతి, సిహెచ్ ఓ భాస్కర్ రావు, ఫార్మసిస్ట్ నాగేశ్వరరావు, వీహెచ్ ఎన్ రాగమని మరియు పిహెచ్ సి సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బెలగాం : అవగాహనతో హెచ్ఐవి - ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్జీఓ హోంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం కోసం దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల గ్లోబల్ హెల్త్ సెక్టారు స్ట్రాటజీ ద్వారా ముఖ్య సవాళ్ళను అధిగమించడానికి గల అవకాశాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతోందని చెప్పారు. "సమాజమే నడిపించాలి" శీర్షికన 2023 ప్రపంచ ఎయిడ్స్ దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయనగరం ఉమ్మడి జిల్లాలో సమగ్ర సలహా, పరీక్ష కేంద్రాలు ఐసిటిసి కేంద్రాలు, ప్రాథమిక, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఫెసిలిటీ ఇంటిగ్రేటెడ్ ఐసిటిసిలు తదితర హెచ్ఐవి, ఎయిడ్స్ పరీక్ష, సేవ, చికిత్సా సదుపాయాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఎ.ఆర్.టి కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతోందని వివరించారు. జిల్లాలో గల హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు, లక్షిత గ్రూపులకు హెపటైటిస్ పరీక్షలు నిర్వహించి, హెపటైటిస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 391 మందికి పింఛను అందిస్తోందని అన్నారు. విద్యాశాఖ ద్వారా ఎన్ఎస్ఎస్ సహకారంతో కళాశాలల్లో రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమంను ఏర్పాటు చేస్తూ యువతీ యువకులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై సంపూర్ణ అవగాహన పెంచడంతో పాటు స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సహించడం జరుగుతోందని అన్నారు. జిల్లాలో ఆరుగురు గర్భిణీలకు హెచ్ఐవి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, 76 సాధారణ కేసులు ఉన్నాయని తెలిపారు. అవగానతో హెచ్ఐవి, ఎయిడ్స్‌ను పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందని, యువత ఇందులో ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా చేయాలన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లాలో గల కళాశాల విద్యార్థులకు, యువతకు హెచ్ఐవి/ ఎయిడ్స్ పై జిల్లా స్థాయిలో క్విజ్, మారథాన్, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు, మంచి సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, కార్యకర్తలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. బి. వాగ్దేవి, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా ఎం. వినోద్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టీ. జగన్మోహనరావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా. యాళ్ళ వివేక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ జిల్లా పర్యవేక్షకులు ఎన్. సాక్షి గోపాలరావు, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘ అధ్యక్షులు జీవిఆర్ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ మరియు ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ వారు ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సెక్రటరీ కె.సత్యం మాట్లాడుతూ మనిషి జీవితంలో యుక్త వయస్సు అనేది చాల ముఖ్యమైన స్థాయని, ఆవయస్సు లో తప్పిదాలుకు పాల్పడుకుండా, మంచి అలవాట్లు అలవారుచుకోవాలని, మహనీయుల జీవిత చరిత్రలు కలిగిన మంచి పుస్తకాలు చదటం అలవర్చుకొని, ఉన్నత లక్ష్యలను ఏర్పాటు చేసుకొని వాటి లక్ష్యసాధనకు కృషి చెయ్యాలని యువతీ యువకులకు పిలుపు నిస్తూ ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం మరో అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించ లేమని, కానీ దాన్ని నివారించ గలమని, ప్రస్తుతం అందుబాటులో ఉన్నఎ.ఆర్.టీ మందులు కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జనార్ధన నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సుభా, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ఎన్.రామకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు,రెడ్ క్రాస్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.గౌరి శంకర్, కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సీతంపేట : ధోనుబాయ్ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై పాఠశాల సిబ్బంది మెడికల్ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకొని ఆ మహమ్మారికి గురు కావద్దని అదేవిధంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్ని అంటరాని వారిగా చూడవద్దని వారిని జాలి దయతో చూసి ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మెడికల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.